# TET_JULY_2024_ 2A _Maths&Science_EM&TM
# 18.10.2024_Morning_Session-1

1. The person who stated that ‘development refers to quantitative and qualitative changes’

   1. Anderson
   2. Craig
   3. Gesell
   4. Hurlock

   ‘వికాసం పరిమాణాత్మక, గుణాత్మక మార్పులను సూచిస్తుంది’ అని పేర్కొన్న వారు.

   1. అండర్‌సన్
   2. క్రైగ్
   3. గెస్సెల్
   4. హర్లాక్

2. “Raju being gifted a voice by his parents and grown into a singer through training” the principle of development involved in this

   1. Developments are Interdependent
   2. Development is a continuous process
   3. Development is the product of interaction
   4. Development is predictable

   రాజుకి తల్లిదండ్రుల ద్వారా గాత్రం లభించి, శిక్షణ ద్వారా గాయకుడిగా ఎదగడంలో ఇమిడియున్న వికాస సూత్రం

   1. వికాసాలు పరస్పర సంబంధాలుగా కొనసాగును
   2. వికాసం అవిచ్ఛిన్నంగా కొనసాగును
   3. వికాసం పరస్పర చర్యల ఫలితం
   4. వికాసంను ప్రాగుక్తీకరించవచ్చు

3. This stage is suitable for learning loco motor skills

   1. Infancy
   2. Early childhood
   3. Adolescence
   4. Late childhood

   చలనాత్మక నైపుణ్యాలు నేర్చుకోవడానికి అనువైన దశ

   1. శైశవ దశ
   2. పూర్వ బాల్యదశ
   3. కౌమార దశ
   4. ఉత్తర బాల్యదశ

4. This person stated that ‘knowledge is constructed through experiences’

   1. Piaget
   2. Watson
   3. Skinner
   4. Kohlberg

   ‘అనుభవాల ద్వారా జ్ఞానం నిర్మించబడుతుంది’ అని పేర్కొన్నవారు

   1. పియాజే
   2. వాట్సన్
   3. స్కిన్నర్
   4. కోల్‌బర్గ్

5. Kohlberg's stage of moral development where 'behaviour is aimed at obtaining rewards'

1. 1st stage
2. 2nd stage
3. 3rd stage
4. 4th stage

'బహుమతులు పొందాలి అనే లక్ష్యం'తో ప్రవర్తించే కోల్‌బర్గ్ నైతిక వికాస దశ

1. 1వ దశ
2. 2వ దశ
3. 3వ దశ
4. 4వ దశ

6. Example for verbal test

1. Otis Mental Ability Test
2. Army Beta Test
3. Bhatia Performance test of Intelligence
4. Draw-a-Person Test

శాబ్దిక పరీక్షకు ఉదాహరణ

1. ఓటిస్ మానసిక సామర్థ్యాల పరీక్ష
2. ఆర్మీ బీటా పరీక్ష
3. భాటియా నిష్పాదన ప్రజ్ఞా పరీక్ష
4. డ్రా-ఎ-పర్సన్ టెస్ట్

7. The stage of creative process in which organisation and reorganization are done is

1. Latency stage
2. Insightful stage
3. Proving stage
4. Preparatory stage

వ్యవస్థీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలు జరిగే సృజనాత్మక ప్రక్రియ దశ

1. గుప్త దశ
2. అంతర్దృష్టి దశ
3. నిరూపణ దశ
4. సన్నాహక దశ

8. Among the following this is not subtest of Differential Aptitude Test

1. Spatial relations
2. Mechanical reasoning
3. Memory ability
4. Numerical ability

డిఫరెన్షియల్ అప్టిట్యూడ్ పరీక్షలో ఉపపరీక్ష కానిది

1. ప్రాదేశిక వివేచనం
2. యాంత్రిక వివేచనం
3. స్మృతి సామర్థ్యం
4. సంఖ్యాత్మక సామర్థ్యం

9. The shape of blots in Rorschach Ink blot test

1. Symmetry
2. Rectangle
3. Square
4. Triangle

రోషాక్ సిరా మరకల పరీక్షలో మరకల ఆకారం

1. సౌష్టవం
2. దీర్ఘచతురస్రం
3. చతురస్రం
4. త్రిభుజం

10. "As there is no choice a daughter in - law who is a vegetarian had to inculcate the habit of taking non-vegetarian in mother-in-laws house" it related to this defense mechanism

1. Internalization
2. Compensation
3. Identification
4. Reaction formation

"అత్తగారింట్లో విధి లేక మాంసాహారం అలవాటు చేసుకునే శాకాహారి కోడలు" ఇది ఈ రక్షక తంత్రానికి చెందును.

1. అంతర్లీకరణం
2. పరిహారం
3. తాదాత్మీకరణం
4. ప్రతిచర్య ఉద్భవం

11. “Learning is a relatively permanent change in behaviour that occurs as a result of reinforcement and practice” is defined by

1. Hilgard
2. Gates
3. Herjanhan
4. Dececco & Crawford

“అభ్యసనం అనేది పునర్బలనం చెందిన ఆచరణ వల్ల ప్రవర్తన రీతిలో ఏర్పడే దాదాపు శాశ్వత మార్పు” అని పేర్కొన్న వారు

1. హిల్‌గార్డ్
2. గేట్స్
3. హెర్జన్ హాన్
4. డిస్సికో & క్రాఫర్డ్

12. A person who learned to drive a car sitting on the right side, can drive a car sitting on the left side is

1. Zero transfer
2. Positive transfer
3. Negative transfer
4. Bilateral transfer

కుడి వైపు కూర్చోని కారు నడపడం నేర్చినవ్యక్తి, ఎడమ చేతి వైపు కూర్చొని కారును నడపడం అనేది

1. శూన్య బదలాయింపు
2. అనుకూల బదలాయింపు
3. ప్రతికూల బదలాయింపు
4. ద్విపార్శ్వబదలాయింపు

13. A student first learned French and then learned English. While trying to recall French words during an exam, instead of French words, English words are coming into his mind. This due to

1. Repression
2. Proactive Inhibition
3. Amnesia
4. Retroactive Inhibition

ఒక విద్యార్థి మొదట ఫ్రెంచ్ నేర్చుకొని తరువాత ఇంగ్లీష్ నేర్చుకొన్నాడు. పరీక్షలో ఫ్రెంచ్ పదాలు గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుంటే ఫ్రెంచ్ పదాలు గుర్తుకు రాకుండా ఇంగ్లీష్ పదాలు గుర్తుకొస్తున్నాయి దీనికి కారణం

1. దమనం
2. పురోగమన అవరోధం
3. అమ్నీషియా
4. తిరోగమన అవరోధం

14. The second step in the process of memorization

1. Retention
2. Recognition
3. Recall
4. Learning

స్మృతి క్రియలో రెండవ సోపానం

1. ధారణ
2. గుర్తింపు
3. పునఃస్మరణ
4. అభ్యసనం

15. Learning concepts through performing activities or experiments is

1. Long term memory
2. Passive memory
3. Logical memory
4. Active memory

కృత్యాలు, ప్రయోగాలు చేయడం ద్వారా అభ్యసన అంశాలను నేర్చుకోవడం

1. దీర్ఘకాలిక స్మృతి
2. నిష్క్రియాత్మక స్మృతి
3. తార్కిక స్మృతి
4. క్రియాత్మక స్మృతి

16. The background scene behind the figure is

1. Ground
2. Concept
3. Cognition
4. Perception

ఆకృతి వెనుక గల దృశ్యం

1. క్షేత్రం
2. భావన
3. సంజ్ఞానాత్మకత
4. ప్రత్యక్షం

17. Author of the book ‘The work of Digestive Glands’ is

1. Pavlov
2. Skinner
3. Thorndike
4. Watson

‘The work of Digestive Glands’ గ్రంథ రచయిత

1. పావ్‌లోవ్
2. స్కిన్నర్
3. థార్న్‌డైక్
4. వాట్సన్

18. A student independently reading a story from a book for his personal satisfaction is

1. Intrinsic motivation
2. Achievement motivation
3. Extrinsic motivation
4. Artificial motivation

ఒక విద్యార్థి పుస్తకంలోని కథను తనకు తానుగా తన సంతృప్తికోసం చదవడం

1. అంతర్గత ప్రేరణ
2. సాధన ప్రేరణ
3. బహిర్గత ప్రేరణ
4. కృత్రిమ ప్రేరణ

19. Using a conditioned stimulus, which was initially used to establish conditioning, as an unconditioned stimulus is

1. Law of Generalization
2. Law of Discrimination
3. Law of Reinforcement
4. Higher order conditioning

ఒకసారి నిబంధన ఏర్పాటు చేయడంలో ఉపయోగించిన నిబంధిత ఉద్దీపనను, నిర్నిబంధిత ఉద్దీపనగా ఉపయోగించడం

1. సాధారణీకరణ నియమం
2. విచక్షణ నియమం
3. పునర్బలన నియమం
4. ఉన్నత క్రమ నిబంధనం

20. "Fruitful teaching is possible for any concept, to anybody and at any developmental stage" was stated by

1. Bruner
2. Vygotsky
3. Bandura
4. Kohler

"ఏ అంశం యొక్క మూల సూత్రాలలైన, ఏ వయస్సు వారికైనా, ఏదో ఒక రూపంలో బోధించవచ్చు." అని పేర్కొన్నవారు

1. బ్రూనర్
2. వైగాట్స్కీ
3. బండూరా
4. కొహ్లర్

21. To know that what extent the students understand the concept and constructed knowledge through continuous comprehensive assessment as per ‘5E’ learning model

1. Elaborate
2. Evaluation
3. Engage
4. Explain

‘5E’ అభ్యసన నమూనా ప్రకారం నిరంతర సమగ్ర మూల్యాంకనం ద్వారా ఏ మేరకు విద్యార్థులు భావనలు అర్థం చేసుకుని జ్ఞానాన్ని నిర్మించుకున్నారో తెలుసుకోవడం

1. విస్తృత రూపం
2. మూల్యాంకనం
3. నిమగ్నం
4. వివరించడం

22. Expand ‘ZPD’

‘ZPD’ అనగా

1. Zone of primary Division
2. Zone of Primary Development
3. Zone of Proximal Development
4. Zone of Proximal Division

23. The author of the book 'Process of Education'

1. Vygotsky
2. Piaget
3. Frobel
4. Bruner

'Process of Education' గ్రంథ రచయిత

1. వైగాట్స్కీ
2. పియాజే
3. ఫ్రోబెల్
4. బ్రూనర్

24. This National Educational Policy started "Operation Black Board".

"నల్లబల్ల పథకాన్ని" ప్రారంభించిన జాతీయ విద్యా విధానం

1. NEP-1968
2. NPE-1986
3. NEP-1998
4. NEP-2020

25. 'Dysphasia' belongs to

1. Oral-language skill
2. Writing skill
3. Arithmetic skill
4. Reading skill

'డిస్ ఫేసియా' అనేది దీనికి చెందినది

1. భాషణ - భాషా నైపుణ్యం
2. లేఖన నైపుణ్యం
3. అంక గణిత నైపుణ్యం
4. పఠన నైపుణ్యం

26. According to RTE-2009, this section states that children means boys and girls between 6-14 years of age

1. Section - 01
2. Section - 04
3. Section - 06
4. Section - 02

RTE-2009 ప్రకారం బాలలు అనగా 6-14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాల బాలికలు అని తెలియజేసే సెక్షన్

1. సెక్షన్ - 01
2. సెక్షన్ - 04
3. సెక్షన్ - 06
4. సెక్షన్ - 02

27. NCF-2022 was prepared by

NCF-2022 ను రూపొందించిన వారు

1. MHRD
2. NCERT
3. CABE
4. NCTE

28. One of the following is not a computer virus

1. Trojan Horse
2. Time Bomb
3. Coral draw
4. Code Red

క్రింది వానిలో కంప్యూటర్ వైరస్ కానిది

1. ట్రోజన్ హార్స్
2. టైమ్ బాంబ్
3. కోరల్‌డ్రా
4. కోడ్ రెడ్

29. 'Dream weaver' is related to the following software

1. Web designing
2. Graphics designing
3. Video designing
4. Audio designing

'డ్రీమ్ వీవర్' అనేది ఈ క్రింది సాఫ్ట్‌వేర్‌కు చెందినది

1. వెబ్ డిజైనింగ్
2. గ్రాఫిక్స్ డిజైనింగ్
3. వీడియో డిజైనింగ్
4. ఆడియో డిజైనింగ్

30. One of the following is not an aim of 'PARAKH' programme by NEP-2020

1. Providing Infrastructure
2. doing Achievement survey
3. Changes & reforms in the examination system
4. Organizations and professional strengthening by bringing changes in Measurement system

కింది వానిలో NEP-2020 ద్వారా ఏర్పరచిన 'PARAKH' కార్యక్రమ ఉద్దేశ్యం కానిది

1. మౌలిక సదుపాయాల కల్పన
2. Achievement సర్వే చేయడం
3. పరీక్షా విధానంలో మార్పులు, సంస్కరణలు తేవడం
4. మాపనం విధానంలో మార్పులు తెచ్చి సంస్థాగతంగా, వృత్తిపరంగా బలపరచడం

31. ఖండకావ్యం ఆకారంలో చిన్నది అందుకే అది లఘుకావ్యం. మహాకావ్యం ఆకారంలో పెద్దది అందుకే అది మహాకావ్యం. ఖండకావ్యంలో మహాకావ్యంలో వలె కథ ఉండదు. కవి ఏదో ఒక కథా భాగాన్ని గ్రహించి పోషిస్తాడు. మహాకావ్యాలలోని సర్గవిభజన ఖండకావ్యాల్లో ఉండదు. మహాకావ్యాలలో వృత్త వైవిధ్యం ఉంటుంది. ఆదర్శ చిత్రణ, యుగధర్మబోధన మహాకావ్య ప్రధాన లక్షణాలు. మహాకావ్యంలో కన్నా ఖండకావ్యంలోని భాష, శైలి, సరసం, లలితం, మధురం.

పై గద్యము ననుసరించి సరికానిది.

1. ఆదర్శ చిత్రణ, యుగధర్మ బోధన మహాకావ్య ప్రధాన లక్షణాలు
2. మహాకావ్యాలలో వృత్త వైవిధ్యం ఉంటుంది
3. లఘు కావ్యంలోని భాష, శైలి, సరసం, లలితం, మధురం
4. ఖండకావ్యాల్లోని సర్గ విభజన మహాకావ్యాల్లో ఉంటుంది

32. గురజాడ దేశభక్తి గేయము కొందరి దృష్టిలో వాచక పుస్తకములలోని నీతుల వంటిది మాత్రమే. కాని శ్రీశ్రీ వంటి వారికది "సమస్త ప్రపంచ మహాజనుల జాతీయగీతం"గా కనిపించినది. దేశభక్తికి సరియైన అర్థమును మానవతా దృష్టితో రంగరించి రచించిన గురజాడ దేశభక్తి గేయము అంతర్జాతీయ ప్రసిద్ధికెక్కినది.

పై గద్యాన్ని అనుసరించి దేశభక్తి గేయమునకు సంబంధించి సరికానిది

1. గురజాడ దేశభక్తి గేయము అంతర్జాతీయ ప్రసిద్ధికెక్కినది.
2. దేశభక్తికి సరియైన అర్థమును మానవతా దృష్టితో రంగరించి రచించారు.
3. గురజాడ దేశభక్తి గేయం అందరి దృష్టిలో వాచక పుస్తకంలో నీతుల వంటిది మాత్రమే.
4. సమస్త ప్రపంచ మహాజనుల జాతీయగీతంగా శ్రీశ్రీ కి దేశభక్తి గేయం కనిపించింది.

33. కనియు గానలేడు కదిలింపడానోరు
వినియు వినగలేడు విస్మయమున
సంపదగలవాని సన్నిపాతంబిది
విశ్వదాభిరామ వినురవేమ

పద్యం ఆధారంగా చూసినా చూడనట్లుండటం, నోరున్నా మాట్లాడకపోవడం వినికూడా విననట్లుండటం - వీరి లక్షణం

1. భాగ్యవంతుడు
2. దుష్టుడు
3. సన్నిపాతుడు
4. లోభి

34. పతికడకు ৫దన్ను గూర్చిన
సతి కడకును వేల్పుకడకు సద్గురు కడకున్
సుతుకడకు రిత్త చేతుల
మతిమంతులు చనరునీతి మార్గము సుమతీ!

పై పద్యం ఆధారంగా వీరి వద్దకు వెళ్ళేటప్పుడు ఖాళీ చేతులతో వెళ్ళరాదు.

1. భర్త, భార్య, భగవంతుడు, గురువు, శత్రువు
2. రాజు, భార్య, భగవంతుడు, గురువు, కుమారుడు
3. రాజు, భర్త, భగవంతుడు, శత్రువు, మంత్రి
4. భర్త, భార్య, తల్లి, తండ్రి, తాత

35. 'మేలిమలుపు' పాఠంలో ఈ క్రీడా ప్రస్తావన కనిపిస్తుంది.

1. పులీమేక
2. బిళ్ళంగోడు
3. అచ్చంగాయలు
4. వైకుంఠపాళి

36. గజల్ ప్రక్రియకు సంబంధించి సత్యాలు

అ. పల్లవి-మత్లా

ఆ. చరణం-తఖల్లస్

ఇ. కవి నామముద్ర-తఖల్లస్

ఈ. చరణం-మక్తా

1. అ, ఆ, ఇ
2. ఆ, ఇ, ఈ
3. అ, ఇ, ఈ
4. అ, ఆ, ఈ

37. "గంగతల్లి! ఇయాలైనా కరిగి నేల తల్లిని కలుస్తాదో కలదో"

ఎద పాతంలో ఈ మాటలు అన్నది

1. పోలమ్మ
2. చంద్రమ్మ
3. రోశమ్మ
4. నరసమ్మ

38. హాలుడు 'గాథాసప్తశతి' పేరిట సంకలనం చేసిన గాథలు ఈ భాషలోనివి

1. సంస్కృతం
2. ప్రాకృతం
3. అవధి
4. మాగధి

39. ‘దండాలు దండాలు భారతమాత’ అనే గేయంతో స్వాతంత్ర్య చైతన్యాన్ని కలిగించిన కవి

1. కుసుమ ధర్మన్న
2. దేవులపల్లి కృష్ణశాస్త్రి
3. గరిమెళ్ళ సత్యనారాయణ
4. కొండేపూడి లక్ష్మీనారాయణ

40. శారద నడుస్తూ పాట పాడుతున్నది. ఈ వాక్యం

1. సామాన్య వాక్యం
2. సంయుక్త వాక్యం
3. సంశ్లిష్ట వాక్యం
4. కర్మణి వాక్యం

41. పీఠిక ప్రక్రియకు సంబంధించిన సత్యాలు గుర్తించండి.

అ. ఇందులో గ్రంథం గురించి, గ్రంథ నేపథ్యం గురించి ఉంటుంది.
ఆ. దీనిని గ్రంథ రచయిత మాత్రమే రాయాలి.
ఇ. దీనిని గ్రంథ రచయితగాని, విమర్శకుడు గాని రాస్తారు.
ఈ. దీనికి ప్రస్తావన, ఆముఖం వంటి పేర్లు ఉన్నాయి.

1. అ, ఇ, ఈ
2. ఆ, ఇ, ఈ
3. అ, ఆ, ఇ
4. ఆ, ఇ, ఈ

42. “మనిషికి అవసరకాలంలో ఆదుకున్న మిత్రుడి కన్నా ప్రియమైనది ఏదీ ఉండదు'' అన్నవారు.

1. గౌతమ బుద్ధుడు
2. గురునానక్
3. గాంధీజీ
4. పతంజలి

43. ‘ నా చదువు’ పాఠం వీరి ఆత్మకథలోనిది.

1. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
2. మామిడిపూడి వెంకట రంగయ్య
3. బులుసు వెంకట రమణయ్య
4. కలువకొలను సదానంద

44. విశ్వనాథ సత్యనారాయణ గారి ఈ రచనకు జ్ఞానపీఠ పురస్కారం వచ్చింది.

1. వేయిపడగలు
2. ఏకవీర
3. కిన్నెరసాని పాటలు
4. శ్రీమద్రామాయణ కల్పవృక్షం

45. ‘నిభ’ పదానికి వికృతి పదం

1. నిబం
2. నెపం
3. నెబం
4. నిపం

46. 'చేలము' పదానికి అర్థం

1. పొలము
2. వస్త్రము
3. కదలడం
4. గొడుగు

47. "కన్ను" పదానికి నానార్థాలు

అ. నేత్రము

ఆ. బండిచక్రము

ఇ. వెదురు మొలక

ఈ. కపిశ

1. ఆ, ఈ
2. అ, ఆ
3. ఆ, ఇ
4. ఇ, ఈ

48. ధనువు పదానికి పర్యాయపదాలు

అ. కార్ముకం

ఆ. మోదరు

ఇ. రపము

ఈ. సింగాణి

1. ఆ, ఇ
2. అ, ఈ
3. ఆ, ఈ
4. అ, ఇ

49. 'సాధువుల హృదయాన శయనించి ఉండేవాడు' అనే వ్యుత్పత్త్యర్థం గల పదం

1. శివుడు
2. సన్న్యాసి
3. ఇంద్రుడు
4. విష్ణువు

50. 'ఆశ్రయం ఇచ్చిన వారికే హాని తలపెట్టు' అనే అర్థంలో ఉపయోగించే జాతీయం

1. నిమ్మకు నీరెత్తినట్లు
2. ఉలుకూ పలుకూ లేకపోవడం
3. కూర్చున్న కొమ్మను నరుక్కోవడం
4. చెవినిల్లు కట్టుకొని పోరు

51. చలన శక్తి గలదు జంతువు గాదది
చేతులెపుడు తిప్పు శిశువుగాదు
కాళ్ళు లేవు సర్వకాలంబు నడచును
దీని భావమేమి తిరుమలేశ!

1. రైలు
2. పాము
3. గడియారం
4. విమానం

52. ప్రకృతులను ఇలా పిలుస్తారు.

1. తద్భవాలు
2. తత్సమాలు
3. ద్రుతములు
4. త్రికములు

53. 'పూచెన్ + కలువలు' ఇందులో మొదటి పదం

1. ద్రుతం
2. ద్రుతప్రకృతికం
3. సంశ్లేష
4. ఆమ్రేడితం

54. నామవాచకానికి లేదా సర్వనామానికి ఉన్న గుణాన్ని తెలిపేది

1. అవ్యయం
2. విశేష్యం
3. క్రియ
4. విశేషణం

55. కవీంద్రుడు, కావ్యానందం, మహేంద్రుడు, వధూపేతుడు వీటిలో భిన్నమైన సంధి పదం

1. వధూపేతుడు
2. మహేంద్రుడు
3. కావ్యానందం
4. కవీంద్రుడు

56. వారు + పోరు సంధి జరిగిన రూపం

1. వారుబోరు
2. వారుంబోరు
3. వారువోరు
4. వార్పోరు

57. 'జలధరము' - పదం సమాసనామం

1. సప్తమీ తత్పురుష సమాసం
2. చతుర్థీ తత్పురుష సమాసం
3. షష్ఠీ తత్పురుష సమాసం
4. ద్వితీయా తత్పురుష సమాసం

58. చంపకమాలకి సంబంధించిన సరైన వాక్యాలు

అ. ఇది జాతి పద్యం
ఆ. ప్రతి పాదం ఆదిలో లఘువు, అంత్యంలో గురువు ఉంటాయి
ఇ. మొత్తం పద్యంలో పదహారు జగణాలు ఉంటాయి.
ఈ. ప్రాసయతి చెల్లుతుంది

1. అ, ఆ
2. ఆ, ఇ
3. ఇ, ఈ
4. అ, ఇ

59. 'అమ్మ చెప్పనిదే ఈ ఇల్లు అమ్మనెవ్వరికీ' ఇందులో అలంకారం

1. యమకం
2. ముక్తపదగ్రస్తం
3. ఛేకానుప్రాస
4. లాటానుప్రాస

60. ఉన్న స్థితిని ఎక్కువ చేసి వర్ణించి చెబితే అది ఈ అలంకారం

1. ఉపమ
2. రూపకం
3. దీపకం
4. అతిశయోక్తి

61. He looked utterly <u>down cast</u> as I shifted to my seat in the last row.
Choose the synonym of the word 'downcast'

1. Conveyed
2. Depressed
3. Reformed
4. Summoned

62. The design was <u>distinct</u>, setting it apart from all others.
Select the antonym of 'distinct' in the sentence.

1. Unique
2. Clear
3. Obscure
4. Defined

63. The following is NOT a meaning of 'turn up!'

1. to appear
2. to increase the volume
3. to decrease
4. to be present

64. Identify the correct use of comma in a large number:

1. 64,35
2. 6,4,35
3. 643,5
4. 6,435

65. ___ the recent changes, we need to adapt our strategy

Choose the correct preposition that fits the blank.

1. In spite of
2. In view of
3. In place of
4. In exchange for

66. The policy is ____company regulations.

Choose the preposition that fits the blank.

1. in line with
2. in back of
3. in place of
4. in light of

67. Identify the interrogative form of the present perfect continuous tense

1. Was / were + subject + verb + ing?
2. Will + subject + base form of the verb?
3. Do / does + subject + base form of the verb?
4. Have / has + subject + been + verb + ing?

68. Choose the statement that correctly uses the present perfect tense.

1. They will arrive now.
2. He has finished his homework.
3. I was playing football.
4. They are painting a wall.

69. Identify the reason why consistency is important in alphabetical ordering within a dictionary.

1. It ensures that the dictionary is colourful and attractive
2. It allows users to look up words in a standard way
3. It enables the dictionary to feature more entries
4. It helps in creating new dictionary editions

70. Select the poetic sentence:

1. Where did you buy this book?
2. I am very hungry.
3. Please give me your pen.
4. The stars in the sky twinkled like diamonds.

71. Identify the grammatically correct sentence:

1. The team had amicable.
2. The teams were amiable.
3. The teams was amicable.
4. The teams was amiable.

72. One of the following is NOT an imperative sentence:

1. Clean your room
2. Turn off the TV
3. What is your name
4. Sit down and listen

73. The instructions were clear. _____, many people still had trouble following them.
Choose the option that fits the blank.

1. For example
2. Consequently
3. Despite
4. Hence

74. I _____ help you with that tomorrow.

Choose the modal verb used to show future ability.

1. will
2. might
3. should
4. would

75. Choose the option that best fits the blank.

When referring to a period of time, distance, or sum of money, use a _________ verb

1. plural
2. dual
3. multiple
4. singular

76. If I had magical powers, I could change the world

Identify the type of conditional sentence:

1. Zero conditional
2. First conditional
3. Second conditional
4. Third conditional

77. Choose the prefix that, when added to ‘happy’ means ‘not happy’.

1. dis-
2. re-
3. un-
4. mis-

78. Identify the idiom that means “to understand something after a period of confusion”.

1. to cut corners
2. to get the hang of it.
3. to kick the bucket.
4. to be in hot water.

79. Choose the adjective that best describes the noun in the sentence.

They visited a _____ museum during their vacation.

1. hardly-boiled
2. red-faced
3. famous
4. recently

80. Choose the sentence with the correctly used subordinating conjunction to indicate time.

1. He will call you because he arrives
2. When you finish your work, please let me know.
3. I will go to the store if it is raining.
4. She was happy since she passed the exam.

81. Choose the sentence that is in active voice.

1. The cake was baked by Mary.
2. The proposal will be reviewed by the committee.
3. The engineer designed the new bridge.
4. The letter was sent by Sarah.

82. Choose the one word substitute for “ a word that has the same meaning as another word”

1. Antonym
2. Synonym
3. Homonym
4. Pronoun

83. Identify the first step in writing a script for a speech:

1. Writing conclusion
2. Creating a list of potential topics
3. Drafting the introduction
4. Researching the topic.

84. While writing a diary entry, the following should be focused on:

1. Detailed descriptions of events, feelings and reflections
2. Only factual information about the day.
3. Listing the tasks for the next day.
4. Copying from a book.

85. Select the example where the definite article is used before names of rivers, seas, and mountain ranges:

1. The stars
2. The Thar desert
3. The Godavari
4. An Indus river.

86. Identify the correct indirect speech:

He said, “I saw him today.”

1. He said that he had seen him that day.
2. He said that he saw him today.
3. He said that he sees him that day.
4. He told me that he saw today.

87. Choose the sentence that correctly converts the compound sentence into a complex sentence.

Smitha is not keeping well, yet she helps her sister out with her household works.

1. Although Smitha is not keeping well, she helps her sister out with house hold works.
2. Smitha is not keeping well but she helps her sister with the household works.
3. She helps her sister out with the house hold work, because she is not keeping well.
4. Despite not keeping well, Smitha helps her sister out with the house hold works.

88. Choose the correct spelling of the word:

1. briliant
2. brilliant
3. brillient
4. brilient

89. Read the following passage.

Traffic congestion and road safety are major concerns in Indian cities, where rapid urbanization has outpaced infrastructure development. Poor road conditions, inadequate traffic management, and a high rate of road accidents impact daily life and public safety. Investing in better infrastructure and implementing effective traffic regulations are essential for addressing these issues.

Identify the major factor contributing to traffic congestion:

1. efficient road condition
2. rapid urbanization
3. advanced traffic management
4. low accident rates.

90. Read the following passage:

Traffic congestion and road safety are major concerns in Indian cities, where rapid urbanization has outpaced infrastructure development. Poor road conditions, inadequate traffic management, and a high rate of road accidents impact daily life and public safety. Investing in better infrastructure and implementing effective traffic regulations are essential for addressing these issues.

Addressing traffic issues requires investing in ____ infrastructure.

Choose the option that fits the blank.

1. outdated
2. minimal
3. temporary
4. better

91. Rahul saves 15% of his salary and his saving is ₹1800.He spends 25% on daily needs. Then his total salary and amount spent on daily needs are

రాహుల్ తన జీతంలో 15% ను పొదుపు చేస్తాడు మరియు అతని పొదుపు మొత్తం 1800. అతడు రోజు వారీ ఖర్చుల నిమిత్తం 25% ఉపయోగిస్తాడు. అయితే అతని మొత్తం జీతము మరియు రోజు వారీ ఖర్చులకు వినియోగించే మొత్తం వరుసగా

1. ₹10000, ₹3000
2. ₹10000, ₹4000
3. ₹12000, ₹4000
4. ₹12000, ₹3000

92. The value of $\text{Cos}\,1^0.\text{Cos}\,2^0.\text{Cos}3^0......\text{Cos}\,179^0$ is

$\text{Cos}\,1^0.\text{Cos}\,2^0.\text{Cos}3^0......\text{Cos}\,179^0$ విలువ

1. 1
2. – 1
3. 0
4. $\frac{1}{\sqrt{2}}$

93. If $x$ : y = 5:4 then (4x+2y): (8x+3y) is

$x$ : y = 5:4 అయితే (4x+2y): (8x+3y) నిష్పత్తి

1. 6:13
2. 7:13
3. 13:6
4. 13:7

94. Slope of the line joining two points $\left(0,\sqrt{3}\right)$ and $\left(\sqrt{3},0\right)$ is

$\left(0,\sqrt{3}\right)$ మరియు $\left(\sqrt{3},0\right)$ బిందువుల గుండా పోయే రేఖ వాలు


1. $-1$
2. $0$
3. $1$
4. $\sqrt{3}$

95. ABC is a triangle AD, BE and CF are the medians of triangle ABC and P is the centroid, then which of the following is "TRUE"

ABC ఒక త్రిభుజం, AD, BE మరియు CF లు త్రిభుజం ABC లో గీచిన మధ్యగత రేఖలు మరియు P గురుత్వకేంద్రం అయితే కింది వాటిలో "సత్యము" ఏది?

1. $PD = \frac{2}{3}\ AD$
2. $BE = \frac{2}{3}\ BP$
3. $PF = \frac{2}{3}\ CF$
4. $BP = \frac{2}{3}\ BE$

96. In the figure PQ//ST. If $\angle PQR = 110^0$ and $\angle RST = 130^0$ then Reflex $\angle QRS =$




పటంలో PQ//ST, $\angle PQR = 110^0$ మరియు $\angle RST = 130^0$ అయితే $\angle QRS$ యొక్క పరావర్తన కోణము =

1. 60°
2. 240°
3. 300°
4. 120°

97. If a, b are twin primes, a > b and b, c are twin primes, b > c then a – c is

1. Perfect number
2. Prime number
3. Perfect square number
4. Odd number

a, b లు కవల ప్రధాన సంఖ్యలు, a > b మరియు b, c లు కవల ప్రధాన సంఖ్యలు, b > c అయిన a – c

1. పరిపూర్ణ సంఖ్య
2. ప్రధాన సంఖ్య
3. పరిపూర్ణ వర్గ సంఖ్య
4. బేసి సంఖ్య

98. Four angles of a nonagon are 85°, 95°, 105°, 115°. All the other angles are equal. The measure of each of equal angles is

ఒక నవభుజిలోని నాలుగు కోణాలు 85°, 95°, 105°, 115°. మిగిలిన కోణాలు అన్నీ సమానము. అయితే సమాన కోణాలలో ఒకదాని కొలత

1. 140°
2. 196°
3. 144°
4. 172°

99. A, B are disjoint sets then n(A–B) is

A, B లు వియుక్త సమితులు అయిన n(A–B) యొక్క విలువ

1. n(A)
2. n(B)
3. 0
4. $\phi$

100. The probability of getting a perfect cube number from the numbers started from 1to 100.

1 నుండి 100 వరకు గల సంఖ్యలలో సంపూర్ణ ఘన సంఖ్య వచ్చుటకు సంభావ్యత

1. $\frac{1}{10}$

2. $\frac{1}{15}$

3. $\frac{1}{20}$

4. $\frac{1}{25}$

101. $1.\overline{27} =$ ____

1. $\frac{127}{99}$

2. $\frac{127}{90}$

3. $\frac{14}{11}$

4. $\frac{7}{50}$

102. A box contains 8 cards which are numbered integers −3, −2, −1, 0, 1, 2, 3 and 4 (each number on each card). If one card is drawn at random from the box, then the percentage of probability of getting a card containing non positive integer is

ఒక పెట్టెలో −3, −2, −1, 0, 1, 2, 3 మరియు 4 (ఒక్కొక్క కార్డు పై ఒక్కొక్క సంఖ్య) అనే పూర్ణ సంఖ్యలు రాయబడి ఉన్న 8 కార్డులు ఉన్నాయి. యాదృచ్ఛికంగా ఒక కార్డు తీసిన అది ధనేతర పూర్ణ సంఖ్య గల కార్డు అవ్వడానికి గల సంభావ్యత శాతం

1. 50
2. 40
3. 30
4. 20

103. Factors of the expression $x^4 - (y+z)^4$

$x^4 - (y+z)^4$ సమాసం యొక్క కారణాంకాలు

1. $x^2 \quad (y \quad z)^2 \quad x \quad y \quad z \quad x-y-z$
2. $\left(x^2 + (y+z)^2\right)\left(x - \mathrm{y} - \mathrm{z}\right)\left(x - \mathrm{y} + \mathrm{z}\right)$
3. $\left(x^2 - (y+z)^2\right)\left(x + \mathrm{y} - \mathrm{z}\right)\left(x - \mathrm{y} + \mathrm{z}\right)$
4. $\left(x^2 - (\mathrm{y}+\mathrm{z})^2\right)\left(x - \mathrm{y} - \mathrm{z}\right)\left(x + \mathrm{y} - \mathrm{z}\right)$

104. In the arithmetic progression the ratio of $18^{th}$ and $11^{th}$ terms is 3:2 then the ratio of $21^{st}$ and $5^{th}$ terms is

అంకశ్రేణిలో **18**వ మరియు **11**వ పదాల నిష్పత్తి **3:2** అయిన **21**వ మరియు **5**వ పదాల నిష్పత్తి

1. 3:2
2. 3:1
3. 1:3
4. 2:3

105. Regular polygon having each of its exterior angle as $60^0$ possess the rotational symmetry of order ____

ప్రతీ బాహ్యకోణం $60^{\circ}$గా గల ఒక క్రమ బహుభుజి యొక్క భ్రమణ సౌష్టవ పరిమాణం

1. 4
2. 3
3. 6
4. 12

106. Product of $3x, -4xy, 2x^2, 3y^2$ and $5x^2y^2$.

$3x, -4xy, 2x^2, 3y^2$ మరియు $5x^2y^2$ ల లబ్ధం

1. $-360x^7y^5$
2. $360x^7y^5$
3. $360x^6y^6$
4. $-360x^6y^5$

107. Assertion: Area of a trapezium having its parallel sides of lengths 10m, 12m and the perpendicular distance between their parallel sides as 7m is $77m^2$

Reason: Area of a Trapezium is measured using the formula $A = \frac{1}{2} d_1 d_2$. (Here $d_1$, $d_2$ are diagonals of trapezium)

1. Assertion and Reason are true
2. Assertion is true Reason is false
3. Assertion is false, Reason is true
4. Assertion and reason both are false

ప్రకటన: సమాంతర భుజాల పొడవులు 10మీ॥, 12 మీ॥ గా మరియు ఆ భుజాల మధ్య లంబదూరం 7మీ॥ గా గల ఒక ట్రెపీజియం యొక్క వైశాల్యం 77చ.మీ.

కారణం: ట్రెపీజియం వైశాల్యాన్ని $A = \frac{1}{2} d_1 d_2$. సూత్రం ఉపయోగించి కనుగొంటాము. (ఇక్కడ $d_1$, $d_2$లు ట్రెపీజియం కర్ణాలు)

1. ప్రకటన మరియు కారణం రెండూ సత్యము
2. ప్రకటన సత్యం కారణం అసత్యం
3. ప్రకటన అసత్యం, కారణం సత్యం
4. ప్రకటన మరియు కారణం రెండూ అసత్యం

108. **Column-I** **Column-II**

| | Column-I | | Column-II |
|---|---|---|---|
| i) | $2x+3y=40;\ 6x+5y=10$ | a) | Coincident lines |
| ii) | $2x+3y=40;\ 6x+9y=50$ | b) | Intersecting lines |
| iii) | $2x+3y=10;\ 4x+6y=20$ | c) | Parallel lines |

| | **కాలమ్-1** | | **కాలమ్-2** |
|---|---|---|---|
| i) | $2x+3y=40;\ 6x+5y=10$ | a) | ఏకీభవించే రేఖలు |
| ii) | $2x+3y=40;\ 6x+9y=50$ | b) | ఖండన రేఖలు |
| iii) | $2x+3y=10;\ 4x+6y=20$ | c) | సమాంతర రేఖలు |

1. i-a, ii-b, iii-c
2. i-b, ii-a, iii-c
3. i-b, ii-c, iii-a
4. i-c, ii-a, iii-b

109. The slant height of a right circular cone of height 12cm and radium 9cm is (in cm)

12 సెం.మీ. ఎత్తు మరియు 9 సెం.మీ. భూవ్యాసార్థం కల్గిన క్రమ వృత్తాకార శంఖువు యొక్క ఏటవాలు ఎత్తు (సెం.మీ.లలో)

1. 15
2. 21
3. 63
4. $\sqrt{63}$

110. To know as to what extent the data is scattered we find

1. Median
2. Mode
3. Mean
4. Range

ఒక దత్తాంశం ఎంత మేరకు విస్తరించినదో తెలుసుకొనుటకు
మనం దీనిని కనుగొంటాం

1. మధ్యగతం
2. బాహుళకం
3. సగటు
4. వ్యాప్తి

111. The value of $1 - Sin\theta \quad 1 \quad Sin\theta \quad 1 \quad \tan^2\theta$ where $0 < \theta < 90^0$

$0 < \theta < 90^0$ అయితే $1 - Sin\theta \quad 1 \quad Sin\theta \quad 1 \quad \tan^2\theta$ యొక్క విలువ

1. 1
2. 0
3. −1
4. 2

112. Points (8, 1) (K, −4) and (2,−5) are collinear then value of 'K' is

(8, 1) (K, −4) మరియు (2,−5) బిందువులు సరేఖీయాలు అయితే
'K' విలువ

1. −2
2. −3
3. 2
4. 3

113. To find the mode of a grouped data we use the formulae

Mode = $l+\left(\frac{f_1-f_0}{2f_1-f_0-f_2}\right)\times h$, Here $f_0$ represents

1. Lower boundary of the modal class
2. Frequency of the class succeeding the modal class
3. Frequency of the class proceeding the modal class
4. Frequency of the modal class.

వర్గీకృత దత్తాంశమునకు బాహుళకం కనుగొనడానికి ఉపయోగించే

సూత్రం $= l+\left(\frac{f_1-f_0}{2f_1-f_0-f_2}\right)\times h$, ఇక్కడ $f_0$ సూచించునది

1. బాహుళక తరగతి దిగువ హద్దు
2. బాహుళక తరగతి తర్వాత తరగతి పౌనఃపున్యం
3. బాహుళక తరగతి ముందున్న తరగతి పౌనఃపున్యం
4. బాహుళక తరగతి పౌనఃపున్యం

114. In $\Delta$ ABC two points D and E lie on AB and AC respectively such that DE//BC. If $\frac{AD}{DB}=\frac{2}{3}$ and AC = 4.8cm then AE= (in cm)

$\Delta$ ABCలో DE//BC అయ్యేవిధంగా వరుసగా AB మరియు AC లపై గల బిందువులు D మరియు E. $\frac{AD}{DB}=\frac{2}{3}$ మరియు AC = 4.8 సెం.మీ అయితే AE పొడవు (సెం.మీ.లలో)

1. 3.6
2. 1.92
3. 12
4. 3.2

115. The image of India's first satellite 'Aryabhata' printed on which currency note in 1976.

భారతదేశం ప్రయోగించిన మొట్టమొదటి ఉపగ్రహం 'ఆర్యభట్ట' బొమ్మను **1976**లో ఏ కరెన్సీ నోటుపై ముద్రించారు.

1. 10
2. 5
3. 1
4. 2

116. Prabha a student of class 9th, 'finds the cost required to paint a cylindrical pillar when given sufficient information'. This is related to following objective

1. Knowledge
2. Understanding
3. Application
4. Skill

ప్రభ అనే **9**వ తరగతి విద్యార్థి 'తగిన సమాచారం ఇచ్చినప్పుడు స్థూపాకారంలో ఉన్న ఒక స్తంభానికి రంగు వేయడానికి అవసరమయ్యే ఖర్చును కనుక్కోవడంలో' ఉండే లక్ష్యం

1. జ్ఞానం
2. అవగాహన
3. అన్వయం
4. నైపుణ్యం

117. One of the following is not related to ‘VAKT’ approach.

1. Visual
2. Knowledge
3. Auditory
4. Tatik

క్రింది వానిలో ‘VAKT’ ఉపగమానికి సంబంధం కానిది

1. దృశ్య (విజువల్)
2. జ్ఞాన (నాలెడ్జ్)
3. శ్రవణ (ఆడిటరీ)
4. టాటిక్

118. Tools for teaching geometry easily

a) Geo-board
b) Peg-board
c) Napier-board

1. (a) and (c)
2. (b) and (c)
3. (a) and (b)
4. (a), (c) and (b)

జ్యామితిని సులువుగా బోధించడానికి కావలసిన ఉపకరణం

a) జియోబోర్డ్
b) పెగ్‌బోర్డ్
c) నేపియర్ బోర్డ్

1. (a) మరియు (c)
2. (b) మరియు (c)
3. (a) మరియు (b)
4. (a), (c) మరియు (b)

119. “It would be useful to start mathematics clubs in the schools. Variety of activities can be organized in the mathematics club”. This recommendation was made by

“పాఠశాలల్లో గణిత సంఘాలను ప్రారంభించుట ఉపయోగకరము. దానిలో వివిధ రకాల కృత్యాలను నిర్వహించవచ్చు”. ఈ సిఫారసును చేసినది.

1. NCF-2005
2. Kothari Commission (1964-66)
3. NPC-1986
4. PoA, 1992

120. Limitations of ‘Synthetic method’

a) Steps have to be blindly followed
b) Involves less Homework
c) Encourages byhearting
d) Doesn’t provide complete awareness of the topic

‘సంశ్లేషణ పద్ధతి’ పరిమితులు


a) సోపానాలను గుడ్డిగా అనుసరించాల్సి ఉంటుంది.
b) ఇంటి పని తక్కువగా ఉంటుంది.
c) కంఠస్థం చేయడాన్ని ప్రోత్సహిస్తుంది.
d) విషయం పట్ల సంపూర్ణ అవగాహన లభించదు

1. a , b, c
2. b, c, d
3. a, c, d
4. a, b, d

121. From the graph, velocity at t = 4s is

ఇవ్వబడిన గ్రాఫ్‌లో t = 4s వద్ద వేగం

1. 4 m/s
2. 0
3. $\frac{5}{4}$ m/s
4. $\frac{4}{5}$ m/s




122. A ball thrown vertically upwards with a velocity of 14m/s, the maximum height reached by it is (take g=9.8m/s$^2$)

1. $\frac{10}{7}$ m
2. 10 m
3. 0
4. $\frac{7}{10}$ m

14 మీ/సె వేగంతో ఒక బంతి నిట్టనిలువుగా పైకి విసిరి వేయబడినది. అది చేరిన గరిష్ట ఎత్తు ( g=9.8మీ/సె$^2$ గా తీసుకోండి)

1. $\frac{10}{7}$ మీ
2. 10 మీ
3. 0
4. $\frac{7}{10}$ మీ

123. The repeated reflection that results in the persistence of sound is called

1. Echo
2. Reverberation
3. Resonance
4. Propagation

పలుమార్లు పరావర్తనం కారణంగా సాగదీయబడిన ధ్వనియే

1. ప్రతిధ్వని
2. ప్రతినాదం
3. అనునాదం
4. ప్రసారం

124. In a biconvex lens, if the object distance (u) is equal to image distance, then the focal length of lens (f) is

ఒక ద్వికుంభాకార కటకంలో వస్తుదూరం (u) ప్రతిబింబ దూరానికి సమానమైన కటక నాభ్యంతరము (f) విలువ

1. $f = \frac{u}{2}$
2. $f = 2u$
3. $f = 0$
4. $f = \frac{2}{u}$

125. Resistivity: Ω m **::** conductivity : ___________

నిరోధకత : Ω m :: వాహకత్వం : ___________

1. Ω/m
2. $\frac{1}{\Omega m}$
3. m/Ω
4. $\frac{1}{\Omega}$

126. The component not related to a generator among the following is

1. Slip rings
2. Battery
3. Resistor
4. Half split rings

క్రిందివానిలో 'జనరేటర్' కు సంబంధించని అంశం

1. స్లిప్ రింగులు
2. బ్యాటరి
3. నిరోధం
4. అర్ధ స్ప్లిట్ రింగులు

127. On the basis of reactivity the odd one from the following

1. Potassium
2. Aluminum
3. Platinum
4. Calcium

చర్యాశీలత ఆధారంగా క్రింది వానిలో భిన్నమైనది

1. పొటాషియం
2. అల్యూమినియం
3. ప్లాటినం
4. కాల్షియం

128. $C_nH_{2n+2}$ : Alkane : : $C_nH_{2n+1}$ : ___________

1. Alkyl
2. Alkene
3. Paraffin
4. Alkyne

$C_nH_{2n+2}$ : ఆల్కేను : : $C_nH_{2n+1}$ : ___________

1. ఆల్కైల్
2. ఆల్కీన్
3. పారాఫిన్
4. ఆల్కైన్

129. Evaporation of a liquid takes place

1. at the temperature above its boiling point
2. at the temperature below its boiling point
3. at the temperature above its melting point
4. at the temperature below its melting point

ద్రవం భాష్పీభవనం చెందేది

1. దాని భాష్పీభవన స్థానం కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద
2. దాని భాష్పీభవన స్థానం కంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద
3. దాని ద్రవీభవన స్థానం కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద
4. దాని ద్రవీభవన స్థానం కంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద

130. "$nl^x$" methed is used to write electronic configuration of atoms of elements. Here '$x$' stands for

1. Principle quantum number
2. Subshell
3. Number of electrons
4. Spin of electrons

"$nl^x$" పద్ధతిని మూలక పరమాణువుల ఎలక్ట్రాన్ విన్యాసం వ్రాయడానికి ఉపయోగిస్తారు. ఇందులో '$x$' దీనిని సూచిస్తుంది.

1. ప్రధాన క్వాంటం సంఖ్య
2. ఉపకర్పరం
3. ఎలక్ట్రాన్ల సంఖ్య
4. ఎలక్ట్రాన్ల ఆత్మభ్రమణం

131. Assertion (A): Teflon is used for non-stick coating on cook wares.

Reason (R): Teflon is a special plastic on which oil and water can stick

1. Both A & R incorrect
2. Both A & R correct and 'R' is the correct explanation of 'A'
3. Both A & R correct and 'R' is not correct explanation of 'A'
4. 'A' correct but 'R' incorrect

ప్రకటన (A): వంట పాత్రలకు ఆహారపదార్థాలు అంటుకోకుండా చేసే పూత వేయడానికి టెఫ్లాన్‌ను వాడతారు.

కారణం (R): టెఫ్లాన్ అనేది నూనె, నీరు అంటుకునే ప్రత్యేక ప్లాస్టిక్

1. A మరియు R సరైనవి కావు
2. A మరియు R సరైనవి మరియు 'R' 'A' కు సరైన వివరణ
3. A మరియు R సరైనవి మరియు 'R' 'A' కు సరైన వివరణ కాదు
4. 'A' సరైనది కానీ 'R' సరైనది కాదు

132. A wet blue coloured litmus paper brought near dry gas of hydrogen chloride. The correct observation is

1. No change in the colour of litmus.
2. Litmus becomes colourless.
3. Litmus turns to Red.
4. The gas turns to blue.

తడిగా ఉన్న నీటి లిట్మస్ కాగితంను పొడిగా ఉన్న హైడ్రోజన్ క్లోరైడ్ వాయువు దగ్గరకు తీసుకొని రాబడింది. దీనికి సంబంధించి సరైన పరిశీలన

1. లిట్మస్ రంగులో మార్పు ఉండదు.
2. లిట్మస్ రంగును కోల్పోతుంది.
3. లిట్మస్ ఎరుపు రంగుకు మారుతుంది.
4. వాయువు నీలిరంగుకు మారుతుంది.

133. Find the incorrect statement

1. Chromosomes are composed of DNA and proteins.
2. The DNA is seen only in the nucleus of cell.
3. Functional segments of DNA are genes.
4. The undefined nuclear region in bacteria, only with nucleic acids is nucleoid.

క్రింది వానిలో సరికాని వాక్యం ను గుర్తించండి.

1. క్రోమోసోములు DNA మరియు ప్రోటీన్ నిర్మితాలు.
2. కణంలోని కేంద్రకంలో మాత్రమే DNA ఉంటుంది.
3. DNA లోని క్రియాత్మక విభాగాలు జన్యువులు.
4. బాక్టీరియాలో కేంద్రకామ్లం కలిగి ఉండి సరిగా ఏర్పడని కేంద్రక ప్రాంతం న్యూక్లియోయిడ్.

134. The organism having closed type of circulatory system is

1. Octopus
2. Jellyfish
3. Snail
4. Butterfly

సంవృత రక్తప్రసరణ వ్యవస్థను కలిగిన జీవి

1. ఆక్టోపస్
2. జెల్లీఫిష్
3. నత్త
4. సీతాకోకచిలుక

135 The plant that produce Bio-diesel is

1. Hevea brazilensis
2. Parthenium
3. Acacia
4. Jatropa

బయోడీజిల్ ఉత్పత్తి చేయు మొక్క

1. హీవియ బ్రెజీలియన్సిస్
2. పార్థీనియం
3. తుమ్మ
4. జట్రోప

136. The animal that have blowhole on their head to breath is

1. Fish
2. Dolphin
3. Octopus
4. Squid

గాలి పీల్చుకునేందుకు, తల పై భాగంలోని శ్వాసరంధ్రం గల జీవి

1. చేప
2. డాల్ఫిన్
3. ఆక్టోపస్
4. స్క్విడ్

137. The best house keeping practice is

1. Throw the oils and fats in drainage.
2. Throw the used tea leaves in dustbin.
3. Throw the sanitary pads in empty lands.
4. Throw the paints and insecticides in the sinks.

క్రిందివానిలో మెరుగైన ఇంటి నిర్వహణ పద్ధతి

1. వంటనూనెలు మరియు క్రొవ్వులను కాలువలో వేయాలి.
2. వాడిన టీ ఆకులను చెత్తబుట్టలో వేయాలి.
3. సానిటరీ టవల్స్‌ను ఖాళీ ప్రదేశాలలో పడవేయాలి.
4. పెయింట్స్ మరియు పురుగు మందులను సింక్‌నందు వేయాలి.

138. The organism that transmits the Dengue is

1. Culex mosquito
2. Aedes mosquito
3. Anophelese mosquito
4. Tsetse fly

డెంగ్యూ వ్యాధిని వ్యాప్తి చేయు జీవి

1. క్యూలెక్స్ దోమ
2. ఎడిస్ దోమ
3. అనాఫిలిస్ దోమ
4. సీసీఫ్లై

139. Match the following

| | |
|---|---|
| A) Macrobrachium rosenbergii | i) Fresh water fish |
| B) Peneaus monodon | ii) Fresh water prawn |
| C) Mrigal | iii) Marine water fish |
| D) Bhetki | iv) Marine water prawn |

క్రింది వానిని జతపర్చండి

| | |
|---|---|
| A) మాక్రోబ్రాకియమ్ రోజెన్ బెర్గి | i) మంచినీటి చేప |
| B) పీనియస్ మోనోడాన్ | ii) మంచినీటి రొయ్య |
| C) మ్రిగాల్ | iii) సముద్రపు చేప |
| D) భెట్కీ | iv) సముద్రపు రొయ్య |

1. A-ii, B-i, C-iv, D-iii
2. A-iii, B-ii, C-i, D-iv
3. A-ii, B-iv, C-i, D-iii
4. A-iii, B-i, C-iv, D-ii

140. Identify the plants with reticulate venation

A) Wheat

B) Mango

C) Maize

D) Bean

1. A and D
2. A and B
3. B and C
4. B and D

జాలాకార ఈనెల వ్యాపనం కలిగిన మొక్కలను గుర్తించండి.

A) గోధుమ

B) మామిడి

C) మొక్కజొన్న

D) చిక్కుడు

1. A మరియు D
2. A మరియు B
3. B మరియు C
4. B మరియు D

141. Read the statements and answer the following

Statement (P): The Tannins, Latex and Resins are the primary metabolites in plants.

Statement (Q): Some plants secrete chemicals to seal wounds and recover from injury.

1. P and Q both are true
2. P and Q both are false
3. P is true; Q is false
4. P is false; Q is true

ఈ వాక్యాలను చదివి, కింది జవాబులను గుర్తించండి.

ప్రవచనం (P): టానిన్‌లు, లేటెక్స్ మరియు రెసిన్‌లు మొక్కలలో ప్రాథమిక జీవక్రియా ఉత్పన్నాలు

ప్రవచనం (Q): కొన్ని మొక్కలు గాయాలను మూసివేసి వాటిని మాన్పటానికి రసాయనాలను స్రవిస్తాయి.

1. P మరియు Q రెండూ సత్యం
2. P మరియు Q రెండూ అసత్యం
3. P సత్యం; Q అసత్యం
4. P అసత్యం; Q సత్యం

142. The breaking of seed dormancy and stimulation of flowering are controlled by

1. Auxin
2. Abscisic acid
3. Gibberellins
4. Cytokinins

విత్తనాలలో శుప్తావస్థను తొలగించడం మరియు పుష్పించడను ప్రేరేపించడాన్ని నియంత్రించునది

1. ఆక్సిన్
2. అబ్‌సైసిక్ ఆమ్లం
3. జిబ్బరెల్లిన్‌లు
4. సైటోకైనిన్‌లు

143. "In successive generations individuals of the same species have the same number of chromosomes". This was first hypothesized by

1. August Weismann
2. Walther Flemming
3. Gregor Mendel
4. Wilhelm Roux

"వరుస తరాలలోని ఒక జాతి జీవులు ఒకే సంఖ్యలో క్రోమోసోములను కలిగి ఉంటాయి." అని మొదటి సారిగా పరికల్పన చేసినది.

1. ఆగస్ట్ వీస్‌మన్
2. వాల్టర్ ఫ్లెమింగ్
3. గ్రెగర్ మెండల్
4. విల్‌హెల్మ్ రౌక్స్

144. Genetic drift means

1. Change in the frequency of genes in small population.
2. Change in the frequency of genes in large population.
3. Change in the DNA of large population to form new species.
4. Change in the Cytoplasm of small population to form new species.

జన్యు విస్థాపనం అనగా

1. చిన్న జనాభాలో ఆకస్మికంగా జన్యువుల పౌనఃపున్యంలో కలిగే మార్పు
2. పెద్ద జనాభాలో ఆకస్మికంగా జన్యువుల పౌనఃపున్యంలో కలిగే మార్పు
3. పెద్ద జనాభాలో కొత్త జాతులను ఏర్పరచుటకు DNA లో కలిగే మార్పు
4. చిన్న జనాభాలో కొత్త జాతులు ఏర్పరచుటకు జీవపదార్థంలో కలిగే మార్పు

145. The chemical that should be store in dark coffee colour glass bottle is

1. Barium chloride
2. Potassium Carbonate
3. Bismuth Salts
4. Ferrous Salphate

ఖచ్చితంగా ముదురు కాఫీ రంగు గాజు సీసాల్లోనే నిలువ చేయవలసిన రసాయనం

1. బేరియం క్లోరైడ్
2. పొటాషియం కార్బోనైట్
3. బిస్మత్ లవణాలు
4. ఫెర్రస్ సల్ఫేట్

146. As part of teaching learning of a lesson "Solar family", each student played a role of one planet. According to 'Edgar Dale' the experiences gained by the students is

1. Model experiences
2. Demonstration experiences
3. Dramatized experiences
4. Direct beneficial experiences

"సూర్య కుటుంబం" అనే పాఠ్యాంశం యొక్క బోధనాభ్యసనలో భాగంగా ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క గ్రహం పాత్రను పోషించారు. 'ఎడ్గార్‌డేల్' ప్రకారం ఈ విద్యార్థులు పొందిన అనుభవాలు

1. నమూనా అనుభవాలు
2. ప్రదర్శన అనుభవాలు
3. నాటకీకరణ అనుభవాలు
4. ప్రత్యక్ష ప్రయోజనాత్మక అనుభవాలు

147. By looking at the formulae $CaCO_3$, a student said the number of elements in it, their number, atomic weights, molecular weights and oxidation numbers. The academic standard he achieved here is

1. Knowledge
2. Understanding
3. Analysis
4. Evaluation

"ఒక విద్యార్థి $CaCO_3$ అనే ఫార్ములాను చూసి దానిలోని మూలకాలను, వాటి సంఖ్య, పరమాణు భారాలు, అణు భారాలు, ఆక్సిడేషన్ సంఖ్యలను చెప్పగలిగాడు" - అతను సాధించిన విద్యా లక్ష్యం

1. జ్ఞానం
2. అవగాహన
3. విశ్లేషణ
4. మూల్యాంకనం

148. When comparing the structure of science to the structure of building, this part of science is comparable to the vertical columns of a building

1. Generalisations
2. Concepts
3. Theories
4. Processes

విజ్ఞానశాస్త్ర నిర్మాణాన్ని భవన నిర్మాణంలో పోల్చినపుడు, భవనంలోని నిలువు స్తంభాలతో పోల్చదగిన విజ్ఞానశాస్త్ర భాగం

1. సామాన్యీకరణాలు
2. భావనలు
3. సిద్ధాంతాలు
4. ప్రక్రియలు

149. Raghu used a chart showing components of food, their types, sources, health benefits to teach the lesson "components of food". The chart used by him is

1. Stream chart
2. Tree chart
3. Organizational chart
4. Process chart

రఘు "ఆహారంలోని అంశాలు" అనే పాఠ్యాంశాన్ని బోధించటానికి, ఆహారంలోని అంశాలు, వాటి రకాలు, లభించే పదార్థాలు, ఆరోగ్య లాభాలు వంటి అంశాలను చూపించే చార్టును ఉపయోగించాడు. అతను ఉపయోగించిన చార్టు ఒక

1. స్ట్రీమ్ చార్ట్
2. వంశవృక్ష చార్ట్
3. వ్యవస్థానుక్రమ చార్ట్
4. విధాన చార్ట్

150. "A textbook is a printed form of basic instructional material used in the class room" – quoted by

1. Simpson
2. Hunter
3. Louis B. Vogel
4. Cunningham

"పాఠ్య పుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌలిక బోధనోపకరణం" అని చెప్పినది

1. సింప్సన్
2. హంటర్
3. లూయిస్ బి. వొగెల్
4. కన్నింగ్ హామ్